ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 6 | మార్చి | 2025 | పేజీలు: 5


## రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసినజిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 05 (ప్రజా జ్యోతి):జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ.రాణి కుముదిని ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్) ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.



# పట్టభద్రుల్లోనూ కమలం జోరు

**బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం**

**మెజారిటీ 5,494**

**కాంగ్రెస్ కు తప్పని ఓటమి**

**రెండో ప్రాధాన్యత ఓట్లతో ఫలితం**

**అంజి రెడ్డిని అభినందించిన కేంద్రమంత్రి సంజయ్**





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5 (ప్రజా జ్యోతి)** హెురా హెూరీ గా జరిగిన త్రిము ఖ ఎమ్మెల్సీ ఎన్నికల పోరులో చివరి కి విజయం బిజెపి ని వ రించింది.ఇదివరకు ఉపాధ్యా యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ య దుందుభి మ్రోగించి పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సై తం కమలం జోరు కొన సాగిం ది. ఎంతో ఉత్కంఠ రేపిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీ జేపీ అభ్యర్థి అంజిరెడ్డివిజయం సాధించారు. చివరి వరకు పో రాడిన కాంగ్రెస్ పార్టీకి నిరాశత ప్పలేదు. మొదటి ప్రాధాన్య త ఓట్ల లో ఎవరు కోటా ఓటుకు చేరకపోవడంతో రెండవ ప్రాధా న్యత ఓట్లు ఫలితాన్ని తేల్చా యి. 53 మంది ఎలిమినేషన్ తర్వాత కూడా ..మిగతా 2లో




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మహిళలకు ప్రత్యేకంగా అవగాహన**

**సైబర్ డీఎస్పి హసీబుల్లా**

**మార్చి 5 మహిళా సైబర్ జాగృ తి దినోత్సవం**

**సైబర్ బానిసత్వం, డిజిటల్ అరెస్ట్, ఉద్యోగ మోసాల పై విద్యార్థినులకు అవగాహన**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజా జ్యోతి)** సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్క రూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మహిళలు మరీ జాగ్రత్తగా ఉండాలని సైబర్ డి ఎస్పీ హసీబుల్లా స్పష్టం చేశా రు. బుధవారం మార్చి 5 ..మిగతా 2లో



## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎ స్**

**జిల్లాలోని రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ గుర్తింపు.. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో నివారణ చర్యలు**

**రంబుల్ స్టెప్స్, సూచిక బోర్డు లు, స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ లేజర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలి**

**రోడ్డు ప్రమాదాలను నివారిం చేందుకు ప్రత్యేక కార్యచరణ**

**జిల్లా పోలీసు అధికారులతో రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్**

2

## భద్రత లేని ఆర్టీసీ కార్గో సేవలు

మావల మార్చ్ 5 (ప్రజ్యాజ్యోతి) ఆదిలాబాద్ జిల్లా ప్రయాణ ప్రాంగణం వద్ద కార్గోకు సంబంధించిన సరుకులను ఆసిఫాబాద్ డిపోకు చెందిన %ూ 20౧% 9369 నంబరు గల ఎక్స్‌ప్రెస్ బస్సు డిక్కీలో వేసుకొని ఉదయం ఆసిఫాబాద్ కు బయలు దేరింది ఆదిలాబాద్ నుండి మావల ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వరకు వెళు తుండగా బస్సు వెనుకాల వచ్చే సదరు



..మిగతా 2లో

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ.. జీవితంలో ఉన్నతంగా రాణించాలి





## బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5,(ప్రజా జ్యోతి)** బేల మండలం ద హెగాం గ్రా మంలో క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్ కుముఖ్య అతిథిగా హా జరై ట్రోఫీలను అందించిన బో రంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత భవిష్యత్తును పొందాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బేల మండలంలోని దహెగాం గ్రామంలో తిరంగా క్రికెట్ క్లబ్ దహెగాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్ నేడు నిర్వహించగా క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి మ్యాచ్ ని ప్రారంభించి పాల్గొంటున్న జట్టులు ఇరువురికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం మ్యాచ్ లో గెలుపొందిన జట్టుకు, రన్నరప్ గా నిలిచిన జట్లకు ట్రోఫీలను, ప్రైజ్ లను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ప్రతినిత్యం ఏదో ఒక క్రీడలో పాల్గొనడం ద్వారా శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతాయని అన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నిస్తూ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు కృషి చేస్తోందని అన్నారు. క్రికెట్ పై మక్కువతో ఎంతో మంది జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సైతం ప్రతిభ కనబర్చడం జరిగిందన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని, క్రీడలు ఎవరి జీవితంలో వారికి తీపి గుర్తుగా మిగిలిపోతాయని, క్రీడాకారులు ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని,అదే స్ఫూర్తిని నిజ జీవితంలో అలవర్చుకోవాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బేల మాజీ %ఓజ్\%ఽ% రాందాస్ నక్లే, బేల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫయాజుల్లా ఖాన్, మాజీ చైర్మన్ వామన్ వాంఖడే, మాజీ ఎంపీపీ బేల బాపురావ్ హల్కే, మాజీ సర్పంచ్ రూపారావ్ వాంఖడే, మార్కెట్ డైరెక్టర్ చంద్రకాంత్ మడావి, దహెగావ్ పార్టీ నేత భోక్రే శంకర్ ,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడే అవినాష్ ,సాగర్ ఠాక్రే , హేమంత్ సవాపురే, భాస్కర్ ఖడ్సే , సోహన్ ఖడ్సే , స్వప్నిల్ చవాన్ , గులాబ్ చవాన్ ,విజయ్ డార్నే , ప్రమోద్ భోయార్ , చంద్రకాంత్ భోయార్ , గణేష్ వాంఖడే , వైభవ్ , మున్నా భాయ్, గంభీర్ ఠాక్రే తదితరులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ 316వసారి అన్నదాన కార్యక్రమం





## జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం

**బెల్లంపల్లి, మార్చి 05(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 316 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 316 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత గడికొప్పుల సుమలత-కమలాకర్ దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి, వాలింటర్లు రాచకొండ గోవర్ధన్ రావు, ఇప్ప రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**బోథ్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** ఈనెల 8న జరిగే జాతీయ లోక్ ఆదాలత్ ను విజయవంతం చేయాలనీ బుధవారం బోథ్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయస్థానం గదిలో లాయర్లు పోలీసులతో నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూమార్చ్ 8న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ లో రాజీకి అవకాశం ఉన్న కేసులు తగాదాలు భూ వివాదాలు భార్యభర్తల కుటుంబ తగాదాలు సివిల్ క్రిమినల్ బ్యాంకు అన్ని రకాల కేసులు ఒక్కరోజులోనే పరిష్కారం చేయడం జరుగుతుందని జడ్జి తెలిపారు. కక్షిదారులు ఈ సదా అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ఘనంగా నరహరి ఐఎఎస్ పుట్టిన రోజు వేడుకలు

**బెల్లంపల్లి, మార్చి 05(ప్రజాజ్యోతి)** మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, దేశంలోని ప్రముఖ ఐఏఎస్ అధికారులలో ఒకరైన, పేద ప్రజల ఆశాజ్యోతి సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పుట్టిన రోజు వేడుకలు బసంత్ నగర్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించారు. ఆయన అభిమానులు, మిత్రులు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పిటీసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొయ్యల ఏమాజి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకుడు కేశవ్ రెడ్డి, ఆర్ టి సి కార్మిక నాయకులు కే.ఎస్. రావు, ఆలయ ఫౌండేషన్ సీఇఓ రమేష్, డిప్యూటీ సీఈఓ రాజేందర్, తిరుపతి, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.








## సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతూనే విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5 (ప్రజా జ్యోతి)** సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతూనే ఓ గిరిజన యువకుడు విద్యు దాఘాతంతో మృతి చెందిన సంఘటన ఒకటి సిరికొండ మండలంలో చోటు చేసుకుం ది. గ్రామస్తులు తెలిపిన వివరా ల ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి. సిరికొండ మండలం లో ని తుమ్మల్ పాడ్ గ్రామానికి చెందిన యువకుడు ఇంగోలే విలాస్ (24) అనే బుధవారం సాయంత్రం తన ఇంట్లో సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతుండగా అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తో కింద పడి మృతి చెందాడు. ఇ ది గ్రహించి న కుటుంబ స భ్యు లు వెంటనే హుటాహుటిన చికి త్స నిమిత్తం ఆదిలాబాద్ రి మ్స్ కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సిరికొండ పోలీసు లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహా న్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్ప త్రికి తరలించి కేసు నమోదు చే సి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



### కోడ్ ఉల్లంఘించిన

## ప్రభుత్వ ఉద్యోగిపై కేసు నమోదుచేయాలి

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సామ రూపేష్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజా జ్యోతి) ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి బిజె పి పార్టీకి సంబంధించిన వీడి యోలు, ఫోటోలు సోషల్ మీడి యాలో ఫార్వర్డ్ చేసిన ప్రభు త్వ ఉద్యోగి, ఎన్జీవో జిల్లా అ ధ్యక్షుడు సంద అశోక్ పై కేసు నమోదు చేయాలని వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ ను కలిసి అదిలాబాద్ యువజన కాంగ్రె స్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సా మ రూపేష్ రెడ్డి బుధవారం ఫి ర్యాదు చేశారు. సదరు ఉద్యో గిపై చట్టపరమైన చర్యలు తీ సుకోవాలన్నారు.లేని పక్షంలో రాష్ట్రస్థాయిలో సైతం ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.**

# అదిలాబాద్‌లో బిజెపి విజయోత్సవ సంబరాలు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్సీ ఎన్నికల్లోను బిజెపి విజయదుందుమిరోగించింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం తో పాటు పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం ఆ పార్టీ కైవసం చేస్తుంది. దీంతో ఆదిలాబాద్ లో ఆ పార్టీ నాయకుల సంబరాలు మిందంటాయి. ఆనందోత్సాహాల మధ్య పెద్ద ఎత్తున టపాసులు పెంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు మిఠాయిలు పం చుకుంటూ ఆనందోత్సఫలను జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణతో పాటు స్థానిక నేతాజీ చౌక్ అంబేద్కర్ చౌ తదితర కూడ ల్లలో పెద్ద ఎత్తున బిజెపి నా యకులు, కార్యకర్తలు సంబు రాలు జరుపుకున్నారు. ఈ సం దర్భం గా నాయకులు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ నాయ కు లు అధికార మదంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ఎన్నికలకు వెళ్తే ఈ రా ష్ట్ర ప్రభుత్వం ఓడిపోతుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్ష న్స్ ద్వారా నిరూపించబడ్డదని అన్నారు. అదిలాబాద్ పట్టణ అధ్యక్షులు వేదవ్యాస్ మాట్లా డుతూ ఒక ఉపాధ్యాయుడు 100 ఓటర్లతోటి సమానమని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి సుమారు 15 నెల లు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేవని, ఇ ప్పుడున్న పరిస్థితులు రాష్ట్ర ప్ర భుత్వం యొక్క అభ్యర్థిని గెలి పించుకుంటే సమస్యలు తీరవ ని,ఉపాధ్యాయులకు భావించి ప్రత్యర్థి బిజెపి పార్టీ ఉపాధ్యా య ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ని ఉపాధ్యాయ బృందం గెలిపించుకోవడం జరి గిందని అన్నారు. జాతీయ పా ర్టీ రాష్ట్ర పార్టీ, ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ సూచ న మేరకు ఒక మంచి ప్రణాళిక బద్దంగా ప్రచారం



జరపడం జరి గిందని,ఈ గెలుపు కారణమైన ఉపాధ్యాయ బృందాలు, టి పి యు ఎస్ బృందానికి, బిజెపి నాయకులకు కార్యకర్తలకు పే రుపేరునా ధన్యవాదాలు తెలి యజేశారు. ఈనాటి విజయో త్సవ కార్యక్రమంలో నాయకు లు గంద్రత్ మహేందర్ ,జోగు రవి, దినేష్ మాటోలియా, ద యాకర్, రాకేష్, భీమ్సేన్ రెడ్డి, జ్యోతి రెడ్డి, కొర్రి భూమేష్ ఇత ర బిజెపి నాయకులు పాల్గొ న్నారు.

# ఆపదలో ఆపద్బాంధవుడు

### మలేషియా జైలులో శిక్ష అనుభ విస్తున్న ఖానాపూర్ నియోజక వర్గ వాసులు వారి విడుదలకు కృషి చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్

**కడెం మార్చి 5,( ప్రజా జ్యోతి)** ఉపాధి నిమిత్తం కడెం మండ లం లింగాపూర్, దస్తురాబాద్ మూన్యాల్ గ్రామాలకు చెందిన ఆరుగురు మలేషియా కు వె ళ్లారు. అనంతరం అక్కడ అకా రణంగా జైల్లో ఉన్నారని కు టుంబసభ్యులకు సమాచారం అందగా కుటుంబసభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కి వారి వివ రాలు తెలియజేశారు. ఎలాగై నా జైలులో ఉన్నవారిని విడు దలకు కృషి చేస్తానని హామీ ఇ చ్చి వారి కోసం మలేషియా వె ళ్ళి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రె సిడెంట్ కేటీఆర్ సహాయంతో మలేషియాఉన్నతాధికారులను సంప్రదించి వారు అక్రమ ఆయుధ చట్టం (ద మలేషియా ఆర్మ్స్ యాక్ట్.) కింద జైలులో ఉన్నారని తెలుసుకొని మలేషి యాలోని జైల్లో ఉన్న కడెం మండలం లింగాపూర్ వాసులు రాచకొండ నరేష్, తలారి భా స్కర్, గురుజాల శంకర్, గురి జాల రాజేశ్వర్,



గుండా శ్రీనివా స్, మూన్యల్ గ్రామం దస్తూర బాద్ మండలం కు చెందిన యమునూరి రవీందర్ లు జై ల్లో శిక్ష అనుభవిస్తున్న వీరంద రినీ భూక్యా జాన్సన్ నాయక్ ములాఖాత్ అయి వారిని పరా మర్శించి ఓదార్చి వారి విడుద ల కోరకు కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. అనంత రం అధికారులతో మాట్లాడి ఉ పాధి నిమిత్తం వీరు మలేషి యా వచ్చారని, ఎలాంటి నేరం చేయాలేదని, అకారణంగా వీ రు జైల్లో మగ్గుతున్నారని, భార తదేశంలో వీరి కుటుంబాల ప రిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. ఉపాధి



కోసం మలే షియా వెళ్లి అక్కడ జైల్లో మ గ్గుతున్నారని, తక్షణమే వీరి విడుదలకు తమవంతు సహా య సహకారాలను అందించా లని అధికారులను కోరారు. అనంతరం జాన్సన్ నాయక్ సొంత నిధులతో విరి విడుదల కోరకు ప్రత్యేకంగా అక్కడి స్థాని క న్యాయవాదులను నియ మించి త్వరగా వీరు మలేషి యా జైలు నుంచి విడుదల య్యే విధంగా చర్యలు చేపట్టా లని, జైల్లో ఉన్న ఆరుగురు వి డుదలై ఇంటికి తిరిగి వచ్చే వరకు తన శాయశక్తులా కృషి చే స్తానని జాన్సన్ నాయక్ అ న్నారు.

# గాంధీ భవన్‌లో జరిగిన పార్లమెంట్ స్థాయి సమావేశం

### పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజా జ్యోతి)** హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఘ నంగా జరిగింది. ఈ సమావేశా నికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క అధ్య క్షత వహించారు. ఈ సమావే శంలో ఆదిలాబాద్ కిసాన్ కాం గ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్ర జా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజ లకు చేరవేసి అవగాహన క ల్పించాలన్నారు. అన్ని పార్ల మెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల్లో పార్టీని మరింత బలో పేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సా ధించడం ప్రధాన లక్ష్యంగా పని చేయాలని నాయకత్వం దిశాని ర్దేశం చేసింది. ఈ కార్యక్రమం లో ఏఐసీసీ ఇన్‌చార్జ్ పెరుమా ళ్ విశ్వనాథన్, వివిధ నియోజ కవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, పార్లమెంటు ఇన్‌చార్జ్‌లు, అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు, జిల్లా నా యకులు తదితరులు పాల్గొ న్నారు.




# నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు



## పార్లమెంట్ సభ్యులు గేడం నాగేశ్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆదిలాబాద్ పా ర్లమెంట్ సభ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆయన బుధవారం స్థాని క ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను అన్నిరంగాల్లో అభివృద్ధి పర చాలనే ఏకైక లక్ష్యంగా ముం దుకు వెళ్తున్నామని అన్నారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో ఇ చ్చిన హామీల మేరకు వాటి సాధన కోసం అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ల క్ష్యంగా తాను పనిచేస్తు న్నా నని స్పష్టం చేశారు. ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి బుధవారం స్థానికం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే అయి ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని ఆయన అ న్నారు. ఇది ఓర్వలేకనే మాజీ మంత్రి జోగు రామన్న లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆ యన పేర్కొన్నారు. ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెం డు సార్లు



ఆలోచించి మాట్లా డాలని ఆయన హితవు పలి కారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, నా యకులు రఘుపతి, లాలా మున్నా, అదినాద్, ఎర్రాల న గేష్, విజయ్, రాందాస్, వేద వ్యాస్. కృష్ణ యాదవ్ కరుణా కర్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.



# భవిష్యత్తు భాజపాదే

## ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో భవిష్య త్తు బీజేపీ దేనని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్ప ష్టం చేశారు. రాష్ట్రఅధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో అ సెంబ్లీ ఎన్నికలతో పాటు మొ న్న జరిగిన పార్లమెంట్ ఎన్నిక ల్లో 8 స్థానాలను కైవసం చేసు కోవడంలో కిషన్ రెడ్డి పాత్ర అ భినందనీయమన్నారు.ఆయన చేసిన దశ దిశ నిర్దేశంతో పాటు కార్యకర్తలు శ్రమించడంతో ఉ పాధ్యాయ, పట్టభద్రులా ఎమ్మె ల్సీ ఎన్నికల్లో భారతీయ జన తా పార్టీ బలపరిచిన అభ్యర్థు లు గెలుపొందారని ఆయన అ న్నారు. కేంద్ర మంత్రి బండి సం జయ్ ఉపాధ్యాయుల సమ స్యల పై 317 పై చేసిన పోరాట ఫలితంగా ఉపాధ్యాయ సోద రులు భాజాపాకు మద్దతుగా నిలిచి గెలిపించారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భాజపా ప్రభుత్వము ఏర్పడుతుందని, దానికి నిదర్శనమే నేటి ఫలితా లు అని పేర్కొన్నారు.



# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 05 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఈ నెల 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి రోజు జనరల్ పరీక్షకు 5 వేల 697 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 5 వేల 472 మంది, ఒకేషనల్ పరీక్షకు 668 మంది హాజరు కావలసి ఉండగా 606 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, విద్యార్థుల పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచుతూ పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.